క్లుప్తంగా

ట్రిపుల్ ఐటీకి ముగ్గురు విద్యార్థుల ఎంపిక

దువ్వూరు : మండల పరిధిలోని మాచనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ తెలిపారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన జె.హరీష్ యాదవ్, పి.గణేష్ యాదవ్, జె.సౌమ్య ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు.

నేడు బి.మఠంలో గడప గడపకు కార్యక్రమం

బ్రహ్మంగారిమఠం : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం ఉదయం 7గంటలకు బి.మఠంలోని సుగాలి తండా, పాతూరు, మఠం సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. 11 గంటలకు బి.మఠంలో జగనన్న సురక్ష, 12గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో అధికారుల సమావేశంలో పాల్గొననున్నట్లు తెలియజేశారు.

కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

బద్వేలు అర్బన్ : స్థానిక అర్బన్ పోలీసుస్టేషన్ ఆవరణలోని సబ్‌జైలు సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయంలో ఆషాఢమాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనకదుర్గమ్మ అమ్మవారికి అమృతపాణి అరటిపండ్లతో నిర్వహించిన అలంకారం భక్తులను ఆకట్టుకుంది. దుర్గమాత గుడి ఉత్సవం నిర్వహించారు.

నేటి నుంచి మంగళ చండీహోమాలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శనివారం నుంచి మూడు రోజుల పాటు లోకకల్యాణార్థం విశేష పూజాకార్యక్రమాలను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని దేవతా మూర్తులను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆర్యవైశ్యసభ అధ్యక్షుడు బుశెట్టి రాంమోహన్ రావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు కోరారు.

శాకంబరీ దేవిగా వాసవి మాత

మైదుకూరు : పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వాసవి మాతకు శాకంబరి దేవి అలంకారం చేశారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆలయంలోని వాసవీ మాత మూలవిరాట్‌కు, ఉత్సవ విగ్రహానికి ఆలయంలోని ఇతర దేవతామూర్తులకు వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు చేశారు.

రాజరాజేశ్వరిదేవికి సారె చీరె సమర్పణ

ప్రొద్దుటూరు : స్థానిక శాస్త్రీనగర్‌లోని శ్రీరాజరాజేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారికి భక్తులు ఆషాడ మాసం శుక్రవారం సందర్భంగా సారె చీరె సమర్పించారు. రాజరాజేశ్వరిదేవికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేక పూజలతో అలంకరించారు. 300 మంది మహిళలు ఊరేగింపుగా ఒడి బియ్యం, పిండి వంటలు, పట్టు చీరెలు తీసుకుని వచ్చి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధ్యక్షుడు కోనేటి ఓబుళరెడ్డి, ఉపాధ్యక్షులు బీవీ సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, త్రివిక్రమ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, గురివి రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



సేవకు సలాం



దివ్యాంగురాలైనా.. సేవలో మేటి

దివ్యాంగురాలైన ఈమె పేరు ప్రొద్దుటూరు బాబమ్మ. ఎంఏ చదివిన ఈమె ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని 23వ సచివాలయం పరిధిలో ఆరు క్లస్టర్‌లో వలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కోవిడ్ సమయంలో బాబమ్మ అందించిన సేవలపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి మాస్కులు, గ్లౌజులు పంపిణీ చేయడం, రక్త పరీక్షలు చేయించి కోవిడ్ వ్యాధిగ్రస్తులను గుర్తించడం, ఏఎన్‌ఎంల సహాయంతో ట్రీట్ మెంట్‌కు తరలించడం, రేషన్ బియ్యం ఇప్పించడం ఇలా అన్ని సేవలను అందించారు. ఈమె సేవలను గుర్తించి ప్రభుత్వం సేవా రత్న అవార్డును అందించింది. – ప్రొద్దుటూరు



అనేక పథకాలు వస్తున్నాయి

వలంటీర్ బాబమ్మ అంకిత భావంతో విధులు నిర్వహిస్తోంది. నేను బండిపై ఉప్పు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. మాకు జగనన్న కాలనీలో ఇంటి పట్టా వచ్చింది. మా కుటుంబానికి అమ్మ ఒడి, పింఛన్, జగనన్న తోడు, వైఎస్సార్ ఆసరా పథకాలు మంజూరయ్యాయి. పేదల కోసమే ప్రభుత్వం ఇలాంటి పథకాలను ఏర్పాటు చేసింది. – బాబయ్య, దస్తగిరిపేట, ప్రొద్దుటూరు



కోవిడ్‌లోనూ అన్నీ తానై..

కలసపాడుకు చెందిన కానాసి బాలమ్మ భర్త కరోనా సమయంలో చనిపోయాడు. అతడికి వచ్చే పింఛను కుటుంబానికి ఆసరాగా ఉండేది. భర్త చనిపోయిన తర్వాత బాలమ్మకు పింఛను మంజూరు కాలేదు. ఆమె పరిస్థితిని గమనించిన వలంటీర్ పబ్బతి శ్రీనివాసులు కరోనా సమయంలో కూడా ఈకేవైసీ చేయించి బాలమ్మకు పింఛను ఇప్పించాడు. అలాగే వైఎస్సార్ చేయూత పథకం ద్వారా డబ్బు అందేలా చేశాడు. భర్త పేరు మీదన ఉన్న పొలాన్ని బాలమ్మ పేరుకు మార్చి రైతుభరోసా మంజూరు అయ్యేలా చేశాడు. కరోనా సమయంలో ఇంటికి వచ్చి కూరగాయలు పంపిణీ చేశాడు. ఇలా బాలమ్మ కుటుంబానికి అన్నీ తానై అండగా నిలిచాడు. – కలసపాడు



నా కష్టాలన్నీ తీర్చాడు

కరోనా కష్టకాలంలో నా భర్త చనిపోయాడు. ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోగా వలంటీరు శ్రీనివాసులు వచ్చి పింఛను ఇప్పించాడు. రైతుభరోసా వైఎస్సార్ చేయూత పథకాల సాయం అందేలా చేశాడు. కరోనా సమయంలోనూ ఇంటి వద్దకు వచ్చి కూరగాయలు అందజేశాడు. అతడి రుణాన్ని తీర్చుకోలేను. – కానాసిబాలమ్మ, కలసపాడు



నిరంతరం సేవలోనే..

వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు పింఛన్లు అందించడమే కాదు.. తన క్లస్టర్ పరిధిలోని ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటోంది వలంటీర్ గవిరెడ్డి అమరావతి. ఈమె మైదుకూరు మున్సిపాలిటీలోని పాత పాలెం సి–11 క్లస్టర్‌లో వలంటీర్‌గా పనిచేస్తోంది. కరోనా సమయంలో క్లస్టర్‌లోని వారికి కూరగాయలు, నిత్యావసర సరుకులు, మందులు తెచ్చిస్తూ అందరి మన్ననలను పొందింది. తెల్లవారకముందే ప్రతి నెల పింఛన్ సొమ్ము అందిస్తోంది. ఈమె సేవలను గుర్తించి ప్రభుత్వం 2021లో సేవా వజ్రతో సత్కరించింది. – మైదుకూరు



ఆమె మేలు మరిచిపోను

మా వలంటీర్ అమరావతి ఎంతో ఓర్పుతో ఉంటుంది. ప్రతి నెలా తెల్లవారకముందే పింఛన్ సొమ్ము ఇంటి వద్దకే తెచ్చి ఇస్తుంది. ప్రభుత్వం సేవలు ఏవి అవసరమున్నా చేసి పెడుతుంది. ఆమె మేలు మరిచిపోను. – ఆర్ల బాల ఎల్లమ్మ, పాతపాలెం, మైదుకూరు.



వృద్ధురాలి ఆసరాగా..

ఇక్కడ వృద్ధురాలికి పింఛను ఇస్తున్న వలంటీరు నాగదాసరి నరసింహులు. మండలంలోని అడుసువారిపల్లె గ్రామంలోని చింతకుంటనరసమ్మ అనే వృద్ధురాలికి పింఛను వస్తూ వస్తూ మధ్యలో ఆగిపోయింది. పింఛను ద్వారా వచ్చే డబ్బుపైనే ఆమె ఆధారపడి జీవిస్తోంది. మూడు నెలలు పింఛను రాకపోవడంతో వలంటీరు పింఛను ఎందుకు ఆగిపోయిందో తెలుసుకుని అధికారులతో మాట్లాడాడు. తిరిగి వృద్ధురాలికి పింఛను ఇప్పించాడు. – గోపవరం



వలంటీరుకు రుణపడి ఉంటా

నాకు వృద్ధాప్య పింఛనే ఆధారం. అది కూడా ఆగిపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచలేదు. మా వలంటీరు నరసింహులు నా పరిస్థితి గమనించి అధికారులతో మాట్లాడి తిరిగి పింఛను ఇప్పించాడు. నాకు సాయపడిన వలంటీరు సేవలను మరిచిపోలేను. – చింతకుంటనరసమ్మ, అడుసువారిపల్లె, గోపవరం మండలం

ఎస్‌ఎఫ్‌ఐ మండల నూతన కమిటీ ఎన్నిక

పోరుమామిళ్ల : ఎస్‌ఎఫ్‌ఐ మండల నూతన కమిటీని శుక్రవారం ఆ సంఘం జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షుడిగా నగిరికంటి సందీప్, కార్యదర్శిగా జాలా సుమంత్, ఉపాధ్యక్షులుగా వైష్ణవి, నవిత, వంశీ, రఫీ, వినయ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా మహాలక్ష్మి, నవీన్, గిరి, అశోక్‌లతో పాటు మరో 10 మందిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

నిబంధనలు పాటించండి

పోరుమామిళ్ల : ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలని సీఐ సురేష్‌రెడ్డి, ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి లు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు వారు అవగాహన కల్పించారు. ఇన్సూరెన్ తప్పనిసరి అన్నారు. ఆటో డ్రైవర్లు డ్యూటీలో ఉన్నపుడు మద్యం, గుట్కా, గంజాయి తదితర మత్తుపదార్థాలు తీసుకోరాదన్నారు. సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు.

సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

ప్రొద్దుటూరు : మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యకు తమ సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న కొబ్బరి నూనె, చెప్పులు, యూనిఫాం అందించాలన్నారు. ఈనెల 20, 21న మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ పట్టణాధ్యక్షుడు చంటి, గౌరవాధ్యక్షుడు సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి సాల్‌మోన్, జిల్లా కమిటీ సభ్యుడు విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

పోరుమామిళ్ల : రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరానికి మంచి స్పందన వచ్చింది. పట్టణంలోని బ్రయాన్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిర్వహించిన వైద్యశిబిరంలో కడపకు చెందిన న్యూరాలజీ వైద్యులు నవీన్‌ప్రసాద్ ఆయన బృందం పాల్గొని రోగులను పరీక్షించి ఉచితంగా సరిపడ మందులను అందచేశారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు గిరిప్రణీత్‌రెడ్డి, ప్రజ్వలారెడ్డి, డాక్టర్ మౌనికారెడ్డి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, విదేశీయులు జాన్, థామస్, ఉపసర్పంచ్ ప్రసాద్, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రతి గడపలో సంతోషం



అంజనేయనగర్‌లో లబ్ధిదారురాలికి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి గడపలో సంతోషం కనిపిస్తోందని బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9,10వ వార్డులలోని క్రిష్ణా కాంప్లెక్స్ లైన్, అంజనేయనగర్, కొండారెడ్డివీధిలలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రతి గడపను సందర్శించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. ఈ నాలుగేళ్ళ కాలంలో ఇప్పటికే ప్రతి కుటుంబానికి రూ.1.50 లక్షల నుండి రూ.2 లక్షల వరకు లబ్ధి చేకూరిందని, మరో ఏడాది పాలనలో మరింత లబ్ధి చేకూరనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఇంత మంచి పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మిదేవి శ్రీరాములు, వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ మెంబర్ రామచంద్రారెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు సాంబశివారెడ్డి, ప్రతాప్‌కుమార్, గుబ్బావెంకటసుబ్బయ్య, రజనీకాంత్, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బెస్ట్ డిపోగా తీర్చిదిద్దేందుకు కృషి

– మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు

మైదుకూరు : మైదుకూరు డిపోను రీజియన్‌లో బెస్ట్ డిపోగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు అన్నారు. హిందూపురం డిపో నుంచి బదిలీపై వచ్చిన ఆయన మైదుకూరు డీఎంగా బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం డిపోలోని అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ మైదుకూరు డిపో మొదటి నుంచి రీజియన్‌లో మంచి ఆదాయాన్ని తెస్తున్న విషయం తెలుసన్నారు. అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తాను డిపో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్గో ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా బస్టాండ్ పరిధిలోని 16 స్టాల్స్ ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేసేందుకు టెండర్లను పిలవనున్నట్లు తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన డిపో మేనేజర్ శ్రీనివాసరావును డిపోకు చెందిన నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కార్యదర్శి వీఎస్ రాయుడు, నరసింహులు, ఎంప్లాయిస్ యూనిటీ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు, మునెయ్య తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. ట్రాఫిక్ మేనేజర్ మంజుల పాల్గొన్నారు.

మార్పుకోసం రాష్ట్ర స్థాయి ఉద్యమం

ప్రొద్దుటూరు కల్చరల్ : సమాజంలో నైతిక మార్పుకోసం గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 23 వరకు రాష్ట్రస్థాయి జాగృతి ఉద్యమాన్ని చేపడుతున్నట్లు జీఐఓ రాష్ట్ర అధ్యక్షురాలు సఫియా ఇస్లాహి తెలిపారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఉద్యమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీఐఓ పట్టణ బాధ్యురాలు అయిషా కౌసర్, సభ్యులు రిసాలత్, సల్మా, ముజాహిదా, హబీబా, నఫీసా ఇష్రత్, శాహిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎంఈకి ఎస్‌ఆర్‌ఐటీ అధ్యాపకుని ప్రాజెక్టు ఎంపిక

ప్రొద్దుటూరు కల్చరల్ : మినిస్ట్రీ ఆఫ్ స్మాల్ మైక్రో ఎంటర్‌ప్రైజెస్(ఎంఎస్‌ఎంఈ)కు ఐడియా హాకథాన్ 2.0కు ఎస్‌ఆర్‌ఐటీ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విభాగం అధ్యాపకుడు డాక్టర్ వై.సుదర్శన్‌రెడ్డి ప్రాజెక్టు ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. ఐడెంటిఫై వాటర్ కాంటమినేషన్ జోన్స్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ జియో స్పెటిల్ టెక్నిక్స్ అనే ప్రాజెక్టు ఎంపికైందన్నారు. దేశావ్యాప్తంగా 276 మంది సమర్పించిన వివిధ ప్రతిపాదనలలో రూ.15 లక్షల ఈ ప్రాజెక్టు ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ఎంపికవడంపై హర్షం వ్యక్తం చేశారు. సుదర్శన్‌రెడ్డిని కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

చిరుధాన్యాల సాగు పెంచాలి

గోపవరం : ఖరీఫ్ సీజన్‌లో చిరుధాన్యాల పంటలు సాగు చేయాలని వ్యవసాయాధికారి అరవిందనాయక్ పేర్కొన్నారు. శుక్రవారం గోపవరం రైతుభరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు, రైతులతో చిరుధాన్యాల సాగుపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వసతి గృహ అధికారికి డాక్టరేట్

రాజుపాళెం : రాజుపాళెంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో వసతి గృహ అధికారిగా పనిచేస్తున్న షేక్ మహమ్మద్ బాషిద్ తనకు డాక్టరేట్ వచ్చిందని శుక్రవారం తెలిపారు. కర్నూలులోని రాయలసీమ యూనివర్శిటీ డాక్టరేట్ ప్రకటించిందని, 'ఎ స్టడీ ఆన్ సోషల్, ఎమోషనల్ అండ్ ఎడ్యుకేషనల్ అడ్జస్ట్ మెంట్ ప్రాబ్లెమ్స్ ఆఫ్ టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ ఇన్ రిలేషన్ టు దేర్ అచీవ్‌మెంట్' అనే అంశంపై డాక్టర్ గోవిందరెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు ఈ డాక్టరేట్ లభించినట్లు ఆయన చెప్పారు.

నేటి నుంచి విద్యుత్ సరఫరాలో మార్పులు

గోపవరం : మండలంలోని చెన్నవరం సబ్‌స్టేషన్ పరిధిలోని గోపవరం ఫీడర్‌లో శనివారం నుంచి విద్యుత్ సరఫరా వేళల్లో మార్పు చేసినట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈ చిన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంచూరీ ఫ్లైవుడ్ పరిశ్రమకు సంబంధించి కొత్తగా విద్యుత్ లైన్లు తీస్తున్నందున గోపవరం ఫీడర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. శని, ఆదివారాల్లో ఉదయం 7 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే 17వ తేదీ సోమవారం నుండి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఫీడర్ పరిధిలోని బెడుసుపల్లె, బేతాయపల్లె, కాలనీ–1, 2, సంగసముద్రం, భూమిరెడ్డిపల్లె, గోపవరం గ్రామాలకు వర్తిస్తుందన్నారు. పరిశ్రమలో విద్యుత్‌లైన్లు పూర్తయిన వెంటనే తిరిగి యథావిధిగా విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ఈ ప్రాంత రైతులు, వినియోగదారులు సంబంధిత అధికారులకు సహకరించాలని తెలిపారు. ప్రకటించిన వేళల్లో వ్యవసాయానికి రైతులు విద్యుత్ సరఫరాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ప్రొద్దుటూరు విద్యుత్ డివిజన్ ఈఈ జి.శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని సబ్ స్టేషన్లలో మెయింటెన్స్ పనుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

కలసపాడు : మండలంలోని ముద్దంవారిపల్లె, హృదయపేట, కరణంవారిపల్లె, కలసపాడు, పుల్లారెడ్డిపల్లె, తెల్లపాడు ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 520 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు చిత్తా తోమాస్‌రెడ్డి, డాక్టర్ గీతల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్.ప్రసాద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు శుక్రవారం 1500 నోటుపుస్తకాలను పంపిణీ చేశారు.

సంక్షేమ పథకాలు అందని వారుంటే చెప్పండి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఎవరో చెప్పాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ రామేశ్వరం ప్రాంతం అంటే తాను పుట్టి పెరిగిన ప్రాంతమని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం, సంక్షేమ పథకాలను మంజూరు చేయించడంలో బంగారు మునిరెడ్డి తీవ్రంగా కృషి చేశారన్నారు. వార్డు పరిధిలోని 1200 కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా దాదాపు రూ.15 కోట్లు మంజూరైందన్నారు. రూ.3కోట్లతో రోడ్లు, కాలువలను మంజూరు చేశామన్నారు. రామేశ్వరం ప్రాంత ప్రజలను దృష్టిలో ఉంచుకుని జగనన్న కాలనీ ప్రజల కోసం రూ.53 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామన్నారు. 26వ వార్డులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సతీమణి రాచమల్లు రమాదేవి ఈ వార్డుకు కౌన్సిలర్‌గా ప్రాతినిథ్యం వహిస్తున్నారన్నారు. వార్డులో 912 కుటుంబాలకు రూ.10కోట్లకుపైగా డబ్బు మంజూరైందన్నారు. నియోజకవర్గ పరిధిలో దాదాపు రూ.160 కోట్లు డ్వాక్రా రుణాలు మాఫీ కావాల్సి ఉండగా మూడు విడతల్లో రూ.120 కోట్లు మాఫీ అయిందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ ఇంజనీర్ సాయికృష్ణ, 25, 26 వార్డుల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జిలు షేక్ నూరి, పాలగిరి ఖాజా, వార్డు సచివాలయాల ఇన్‌చార్జి పోసా భాస్కర్, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజా, సచివాలయ అధికారులు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాజుపాళెం : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యురాలు జీరెడ్డి అంజనీకుమారి అన్నారు. మండలంలోని వెల్లాల గ్రామంలోని సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాయపల్లె, కుమ్మరపల్లె, పగిడాల గ్రామాలకు సంబంధించి 900 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేశారు. సర్పంచులు జీరెడ్డి గోవర్ధన్ రెడ్డి, బీరం నారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ప్రభావతి, సచివాలయ కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కానాల బలరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, తహసీల్దార్ ఇందిరా రాణి, ఎంపీడీఓ సయ్యదున్నీసా, ఏపీఓ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు : సర్టిఫికెట్లు ఇస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



దువ్వూరు: మహిళకు రేషన్ కార్డు అందిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

సంక్షేమ పథకాలు చేరువ చేయాలన్నదే సీఎం లక్ష్యం

– ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్ : అర్హత ఉండి కూడా ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి వారికి కూడా సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వల్లెరవారిపల్లె సచివాలయం ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపులో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏదైనా కారణాల చేత అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పథకాలు అందకుండా ఉన్న వారిని గుర్తించి వారికి కూడా పథకాలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, సివిల్‌సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు వివేక్‌రెడ్డి, సుబ్బారెడ్డి, చెంచయ్య, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : మండలంలోని టేకూరుపేటలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ కల్లూరు రమణారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. అవసరమైన వారికి సర్టిఫికెట్లు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదన్నారు. అనంతరం 227 మంది లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సీఎం బాషా, చెన్ను రాజశేఖర్, మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్ పాల్గొన్నారు.

కాశినాయనలో..

కాశినాయన : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎంపీపీ పోలమ్మ, ఎంపీడీఓ మైథిలిలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వరికుంట్ల గ్రామ సచివాలయ ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, తహసీల్దారు రామచంద్రుడు, ఈఓపీఆర్‌డీ ముజఫర్‌రహీమ్, మండల ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్యఆచారి, మాజీ జెడ్పీటీసీ పెద్దరామయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కలసపాడు : మండలంలోని పుల్లారెడ్డిపల్లెలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు. సర్వే ద్వారా 41 మందిని గుర్తించి 25 మందికి వివిధ సర్టిఫికెట్లు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణయాదవ్, చిత్తారాజశేఖర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు అన్నారెడ్డివిజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ వై.ఓబులమ్మ, మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డినారాయణరెడ్డి, సింగరయ్య, యువ నాయకుడు వెంకటరామిరెడ్డి, ఎంపీడీఓ మహబూబ్‌బీ, ఈఓపీఆర్‌డీ మురారి, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదలకు లబ్ధి చేయడం టీడీపీకి ఇష్టంలేదు

దువ్వూరు : జగనన్న సురక్ష ద్వారా ఉచితంగా సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అధికారులు ప్రజల వద్దకు వచ్చి సర్టిఫికెట్లు అందించే వారు కాదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లోనే సచివాలయాలను ఏర్పాటు చేసి అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలను తీర్చుతున్నారన్నారు. అనంతరం అర్హులకు సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, తహసీల్దార్ రమకుమారి, ఎంపీపీ జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ కృష్ణయ్య, సర్పంచ్ నాగులు, ఎంపీటీసీ ఇమాంలు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఓబులరెడ్డి, ఎల్లారెడ్డి, విజయ్, చిన్న మాబాషా, నరసింహులు, సచివాలయ కన్వీనర్ శంకర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, మునిరెడ్డి పాల్గొన్నారు.

పథకాలు అందని వారి కోసమే జగనన్న సురక్ష

బ్రహ్మంగారిమఠం : ప్రభుత్వం నిరుపేదలకు వివిధ రకాల పథకాలను అందిస్తోందని ఇంకా ఎవరికైనా అందకుంటే అటువంటి వారి కోసమే జగనన్న సురక్ష కార్యక్రమని ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని దిరసవంచలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని దరఖాస్తులు చేసుకున్న 30 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ అమీర్‌భాషా, ఎంపీటీసీ గంగమ్మ, డీటీ జాన్సన్, వైఎస్సార్‌సీపీ నాయకులు బిజివేముల మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డి, కమ్మవారిపల్లె సుబ్బయ్యనాయుడు, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ రాజానాయుడు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో సమస్యలు పరిష్కారం

చాపాడు : ప్రభుత్వం నిర్వహిస్తోన్న జగనన్న సురక్ష గ్రామ సభల ద్వారా ఆయా గ్రామాల్లోని సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపీపీ తెలిదేల లక్షుమయ్య పేర్కొన్నారు. మండలంలోని నక్కలదిన్నె గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ జూలై 31 వరకు గ్రామ సచివాలయాల్లో ప్రజలందరికీ ఉచిత సేవలు అందిస్తామన్నారు. గ్రామ సభల్లో ప్రజలు తమ సమస్యలు తెలిపితే పరిష్కారమవుతాయన్నారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ రకాల ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఇన్‌ఛార్జీ ఎంపీడీఓ రాధాకృష్ణవేణి, ఏఓ మ్యాగి, డీటీ భవానీ, జేసీఎస్ కన్వీనర్ రామోహన్‌రెడ్డి పాల్గొన్నారు.